RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 145 | మే 02, 2025 | వెల : రూ.3-00



గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్..

4లో..

## ఎల్ఆర్ఎస్ ఆస్తిపన్నుల చెల్లింపు
# గడువు పొడిగింపు

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**


మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సౌకర్యార్థం ఎల్ఆర్ఎస్, ఆస్తి పనుల చెల్లింపు గడువు పొడిగించినట్లు మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. గతంలో ఎల్ఆర్ఎస్‌పై 25శాతం ఆస్తి పన్ను చెల్లింపుపై ఐదు శాతం రిబేట్ ఇచ్చిన విషయం ప్రజలకు తెలుసునని ఈ నేపథ్యంలో సౌకర్యార్థం ఎల్ఆర్ఎస్ గడువు ఈనెల మూడో తేదీ వరకు ఆస్తి పన్ను చెల్లింపు గడువు ఈనెల ఏడో తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## కిక్కిరిసిన చౌక ధరల దుకాణాలు

**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్, మీర్ పేట కార్పొరేషన్ పరిధిలోని అనేక చౌక ధరల దుకాణాలు ఉదయం 6 గంటల నుండే వినియోగదారులతో కిక్కిరిసి ఉన్నాయి. అన్ని చౌక ధరల దుకాణాల వద్ద వినియోగదారులు క్యూలో నిలబడి ఉదయం నుండి ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్నబియ్యం పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పథకం విజయవంతం అవుతుంది అనడంలో అతిశయోక్తి లేదని వినియోగదారులు అంటున్న పరిస్థితి. గత నెల రోజుల నుండి సన్న బియ్యం అన్నంతో కడుపు నింపుకుంటున్నామని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



## కులగణనలో తెలంగాణ
# రోల్ మోడల్

- దీనిపై అనుభవాలను కేంద్రంతో పంచుకునేందుకు సిద్ధం
- జనగణనలో క్యాస్ట్ సెన్సెస్ చేర్చిన పీఎంకు అభినందనలు
- మంత్రులతో కమిటీ వేసి లెక్కలు తేల్చండి: సీఎం రేవంత్ రెడ్డి

**వేద న్యూస్, హైదరాబాద్ :**

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సందర్భంగా కుల గణనను కూడా చేర్చాలని నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ అనుభవాలను కేంద్ర ప్రభుత్వానికి అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జనాభా లెక్కల్లో కుల గణన అంశం చేర్చాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రివర్గానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. జనాభా లెక్కల్లో కుల గణన చేర్చాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో గురువారం మాట్లాడారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన దేశానికి రోల్ మోడల్‌గా ఉందని, ఈ విషయంలో తమ అనుభవాలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. ఓబీసీల్లో రాష్ట్రాల వారిగా వేర్వేరు కేటగిరీలుగా ఉన్నందున, కుల గణన విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపట్టబోయే ముందు రాజకీయ పార్టీలతో చర్చించడానికి మంత్రులతో ఒక కమిటీని నియమించాలని, అలాగే ఉన్నతస్థాయిలో అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి క్షుణ్ణంగా అధ్యయనం జరగాల్సి ఉంటుందని తెలిపారు. తమ అనుభవాలను పంచుకోవడానికి కేంద్రం మమ్మల్ని పిలిచినా, లేదా కేంద్ర ప్రతినిధులు వచ్చినా, తెలంగాణ నిర్వహించిన కులగణనలో అనుసరించిన విధివిధానాలను వివరిస్తామని చెప్పారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రస్తుత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో కుల గణన పూర్తి చేసి దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. జనాభా లెక్కలు ఎప్పుడు ప్రారంభమై, ఎప్పటికి పూర్తవుతాయో కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని అన్నారు. కుల గణన చేపట్టడంలో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా అధిగమిస్తారో అన్ని రాజకీయ పార్టీలను సమావేశ పరిచి వివరించి, వారి సలహాలను తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

రాష్ట్రాలతో పాటు రాజకీయ

మిగతా 4వ పేజీలో..



## యువతకు సైకిళ్ల పంపిణీ

**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ కు సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సారధ్యంలో కొనసాగిన సైకిల్ యాత్ర విజయవంతగా ముగిసింది. ఈ సందర్భంగా జరిగిన యాత్రలో వెన్న రవితేజ రెడ్డి సహకారంతో ఉపయోగించిన సైకిళ్లను యాత్రలో పాల్గొన్న యువకులకు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి చేతుల మీదుగా గురువారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాత్రలో పాల్గొన్న యువకులతో పాటు వారికి సహకారం అందించిన వెన్న రవితేజ రెడ్డి, గాలి సాయి, చల్లా లక్ష్మికాంత్ లను మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అభినందించారు.

# కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, వరంగల్ :**



దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మే డే వేడుకల్లో మంత్రి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని, చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని,

ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి తెలిపారు.




## గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులకు ఘన సన్మానం

**వేద న్యూస్, మడికొండ :**

మడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థినీ విద్యార్థులకు మడికొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. స్కూల్ టాపర్ విష్ణు(537), హారిక (503), రసజ్ఞ (502) మార్కులు సాధించిన విద్యార్థులను తమ తల్లిదండ్రుల సమక్షంలో స్థానిక ఎంఈఓ, హెడ్మాస్టర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సన్మానించారు. అలాగే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడికొండలో గురువారం ఉచిత వేసవి వినోద శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథు లుగా పాఠశాల హెచ్ఎం సంధ్యారాణి, కాజీపేట ఎంఈఓ మనోజ్ కుమార్, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ హరికృష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు కంప్యూటర్ బేసిక్స్, ఇండోర్ గేమ్స్, స్టోరీ టెల్లింగ్, యోగ, డాన్స్ ఇలాంటి తదితర విభాగాలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**వేద న్యూస్, కాజీపేట :**



కాజీపేట విష్ణుపురికి చెందిన దామెర భరత్, 23 సంవత్సరాలు ,వ్యక్తికి మతిస్థిమితం సరిగా లేనందున గత నెల తేదీ 23 రోజున రాత్రి 7 గంటలకు ఇంటి నుండి వెళ్లడం జరిగిందనీ, ఇప్పటివరకు వరకు ఇంటికి తిరిగి రాలేదని దామెర ఉమా ఫిర్యాదు మేరకు కాజీపేట ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేశామని తెలిపారు.

లేబర్ కోడ్‌ల రద్దుకై
**పోరాడండి**

4లో..

# ఉద్యమ కళాకారుడికి దక్కిన గౌరవం

**వేద న్యూస్, మిర్యాలగూడ రూరల్ :**




పోలిశెట్టి లింగయ్య స్ఫూర్తితో అంకెపాక కోటేశ్, కందుకూరి సుదర్శన్ సహకారంతో కళా రంగానికి పరిచయమై 2005లో డాక్టర్ మువ్వా రామారావు స్థాపించిన జన విజ్ఞాన వేదికలో పరిచయమై షేక్ బాబన్న ప్రతాప్ సహకారంతో 2005లో జాతీయ పనికాహార పథకం ద్వారా కళారంగానికి అంకితమై అప్పటినుండి నేటి వరకు తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక ప్రదర్శనలు ఇచ్చి తెలంగాణ ప్రజలను తన కళల ద్వారా చైతన్య పరచడం జరిగింది. ఎలక్షన్ల సమయంలో అనేకమంది రాజకీయ నాయకులకు తన గొంతు వారధి సారధిగా నిలిచిందనటంలో అతిశయోక్తి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఒక కళాకారుడిగా కిరణ్ అంటే తెలియని వ్యక్తి లేరు అందరికి సుపరి చితం, అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం 2014లో ఏర్పడిన తర్వాత కళాకారులను ఆదరించడానికి సాంస్కృతిక సారధి పేరుతో కొంతమందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. కానీ ఎక్కడ ఏ పొరపాటు జరిగిందో కానీ కిరణ్ కి మాత్రం సారధిలో ఉద్యోగం రాలేదు. హైదరాబాదులో జరిగిన నింగి నేల మేము సైతం సంస్థ మరియు తెలంగాణ భాష సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకాంతాచారి అవార్డుల కార్యక్రమంలో తన కళలను గుర్తించి శ్రీకాంతాచారి అవార్డు తల్లి శంకరమ్మ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నకిరేకంటి కిరణ్ మాట్లాడుతూ తన లో ఉన్న కళాకారుని గుర్తించి ఆవార్డు ప్రధానం చేయడం తనకు ఎంతో సంతోషం ఇచ్చిందని తనలాగే ఉద్యమంలో పనిచేసిన అనేకమంది కళాకారులను నేటి ప్రజాపాలన ప్రభుత్వమైన ఆదుకుని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.



## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### డా.మునీర్ అహ్మద్ షరీఫ్

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తేదీన మిర్యాలగూడ లో నిర్వహించే ఉచిత వైద్య

మిగతా 4వ పేజీలో..

# 25 ఏళ్లకు కలిసిన చైతన్య విద్యార్థులు

- గత మధుర స్మృతులను గుర్తుచేసుకున్న వైనం
- రజతోత్సవ అపూర్వసమ్మేళనంతో సందడి
- హనుమకొండలో ఘనంగా గెట్ టూ గెదర్




**వేద న్యూస్, హనుమకొండ:**

పరకాలలోని శ్రీ చైతన్య మోడ్రన్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ పాఠశాలకు చెందిన 2000%-%2001 బ్యాచ్ కు చెందిన పదో తరగతి విద్యార్థుల అపూర్వసమ్మేళనం ఘనంగా జరిగింది. 25 వసంతాలు(రజోత్సవం) సందర్భంగా హనుమకొండలోని పాపడమ్ బ్లూ బాంక్వెట్ హాల్ లో గురువారం ఆటపాటలతో సందడిగా జరిగింది. సుమారు 60 మంది విద్యార్థులు తమ పాఠశాలలోని చిన్ననాటి మధురస్మృతులను గుర్తు చేసుకుంటూనే..ప్రస్తుతం ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారనే ఒకరికి ఒకరు వివరించుకున్నారు. తమ బ్యాచ్ లో ఎవరైనా అపత్కుల పరిస్థితి ఎదురైనప్పుడూ అండగా నిలవాలని, అందుకోసం వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటుచేసుకోవాలని ఈ బృంద సభ్యులు తీర్మానించు కున్నారు. తమకు పాఠాలు చెప్పి తమను ఉన్నత స్థాయిలో నిలిపిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సుధాకర్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ధరనేశ్వర్, శర్మ, కుమారస్వామి, ఉమలను శాలువా, బోకేలతో సత్కరించి వారికి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలైనా తమను గుర్తు పెట్టుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుచేసుకని గౌరవించనందుకు కృతజ్ఞతలు తెలుపుతూనే...పాఠశాలల్లో చురుగ్గా ఉన్నట్టుగానే కెరీర్ లోనూ అదే జెట్ స్పీడ్ తో దూసుకెళ్లి మరిన్ని ఉన్నతస్థానాల్లో ఉండాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన ప్రతి ఒక్కరికి జ్ఞాపికతో పాటు కలకలం గుర్తుండిపోయేలా గ్రూప్ ఫొటో ఫ్రేమ్ లు అందించారు. ఈ సమ్మేళనంలో 60 మందికిపైగా పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ చైర్మన్



**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన గౌని వీరయ్య కూతురు గౌని మౌనిక-సాయి నిఖిల్ వివాహ వేడుకలు నల్లగొండ పట్టణంలోనే వల్లపునేని కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమనగల్ శ్రీరామలింగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్ పాల్గొని నవ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కళ్యాణం కమనీయంగా జరిగిందని అభివర్ణించారు. ఆయన వెంట సీనియర్ జర్నలిస్ట్ వంగాల వెంకటేష్, చింతకాయల సైదులు, ఎలగపల్లి నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సబ్బండ కార్మికుల మధ్య మే డే సంబరాలు

**వేద న్యూస్,దామరచర్ల**

దామరచర్ల మండల కేంద్రంలో గురువారం నాడు మే డే కార్మికుల దినోత్సవం ని పలు కార్మిక సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిపిఎం మండల నాయకులు,భారీ ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్మికులందరికీ దామరచర్ల మోటార్ మెకానిక్ యూనియన్ సర్పంచ్ జానీ భాష చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లు ఎండలో ఉన్నటువంటి కార్మికులకు అందజేశారు.చైతన్యతాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని సబ్బండ వర్గాల కార్మికులకు మేడే యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్ష వహించినటువంటి బైరం దయానంద్ ను చైతన్యతాపీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డేరంగుల దుర్గయ్య, చైతన్య తాపీ బిల్డింగ్ వర్కర్స్ ప్రధాన కార్యదర్శి యాసం నరసింహారావులు పూలదండ వేసి శాలువ తో సన్మానించడం జరిగింది.

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మే డే సంబరాలు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**




ఐఎన్టియుసి ఆధ్వర్యంలో మే డే సంబరాలు అంబరాన్ని అంటాయి.మే డే సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని తుంగపాడు,యాద్గర్ పల్లి గ్రామాలలో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్ టియుసి జెండాలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి,హమాలీ యూనియన్ అధ్యక్షులు కంచుగట్ల లింగయ్య యాదవ్,నక్క నగేష్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికులరా ఏకంకండి అని అమెరికా లో చికాగో నగరంలో 1886 లో మే 1 తారీఖున మొట్ట మొదటి సారి జరిగిందని,భారత దేశంలో 1923 లో మొదటగా తమిళనాడులో జరిగింది.కార్మికుల పోరాట ఫలితంగా 8 గంటలు పనిదినాలు చేశారు.కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ,ఐఎన్టియుసి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు,పట్టణ ప్రధాన కార్యదర్శి నీరుకంటి నారాయణ,హమాలీ యూనియన్ నాయకులు బంటు రామచంద్ర,నాగిరెడ్డి,వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు సుదిరెడ్డి శేఖర్ రెడ్డి,కారంపూడి రవి,శేఖర్,వెంకట్ రెడ్డి,మచ్చ వెంకన్న,బలరాం,కర్ణకార్ రెడ్డి,శ్రీహరి,బొజ్య,రేమిడాల శ్రీనివాస్,యాదగిరి,గోపి,ఎడ్ల సురేష్,హామాలి యూనియన్ నాయకులు,ఐఎన్టీయూసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా పండ్లు పంపిణీ



**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎన్ఐటీ మీయూసీ మండల అధ్యక్షుడు మారపల్లి రవీందర్, ఉపాధ్యక్షుడు అక్కపాక రాజు ఆధ్వర్యంలో నాగసముద్రం చెరువులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉదయం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం శాయంపేట అంబేద్కర్ సెంటర్ లో నిరుపేదలకు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ,పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ ,బాసని మార్కండేయ ,చిందం రవి ,బాసని శాంతరవి ,కృష్ణమూర్తి ,వరదరాజు ,కట్టయ్య ,రాము ,పరమేశ్వర్, ప్రపంచ రెడ్డి ,కోల శీను, వీరన్న ,రమేష్ మున్సి తదితరులు పాల్గొన్నారు.

## సబ్బని వెంకట్ పరామర్శ

- పలు శుభ కార్యక్రమాలకూ హాజరైన సామాజికవేత్త



**వేద న్యూస్, హుజురాబాద్:**

ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ “జెన్ ప్యాక్ట్” గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని సింగపూర్, బోర్నపల్లి, హుజురాబాద్ పట్టణంలోని పలు కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఇటీవల పలు కారణాల రీత్యా మృతి చెందిన వారి ఫ్యామిలీస్ ను కలిసి వారిలో మనోధైర్యాన్ని నింపారు. సింగపూర్ కు చెందిన ఆటో డ్రైవర్ రాకేష్ తల్లి మృతిచెందగా, ఆ కుటుంబాన్ని కలిశారు. బోర్నపల్లికి చెందిన జీవన్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యానికి సంబంధించి సాయంపై హామీ ఇచ్చారు. అనంతరం వెంకట్ పలు శుభ కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు ఆశీస్సులు అందజేశారు.

## మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

**వేద న్యూస్ కోరుట్ల ప్రతినిధి :**




కార్మిక చట్టాల గూర్చి తెలుసుకుంటే ప్రయోజనం లేదని వాటిని ఉపయోగించుకుంటేనే లాభాలు ఉంటాయి అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం మే డే, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్సూరెన్స్ గూర్చి, ప్రావిడెంట్ ఫండ్ గూర్చి మన దేశంలో అనేక చట్టాలు కార్మికులు, ప్రజల కోసం సిద్దంగా ఉన్నప్పటికీ, వాటిని సద్వినియోగం చేసికోవడానికి మనం చట్టప్రకారం నిబంధనలు సైతం పాటించాలని పేర్కొన్నారు. నిబంధనలు పాటించకుండా చట్టాల నుండి ప్రయోజనాల్ని పొందలేం అని అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, దయ్యా రాజారాం, గడ్డం శంకర్ రెడ్డి వివిధ కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్ కార్యవర్గం సభ్యులు కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్, అలాల సత్యనారాయణ, మన్నె గంగాధర్, గురిజెలా గోపి, గజభీంకార్ వెంకటేష్, కార్మిక కార్యాలయ జూనియార్ అసిస్టెంట్ గణేష్, కార్మిక నాయకులు ఉస్మాన్, ఎఎస్సయ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మే డే వేడుకలు




**వేద న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**

లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గురువారం న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. డ్రైవర్ లందరు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గండూరి రమేష్, చింతమల రమేష్, గడ్డం వెంకన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పెరుమాళ్ళ ప్రవీణ్, గౌరవ సలహాదారులు దేవత్ చిన్ని, కోశాధికారి షారుక్, ఉపాధ్యక్షులు, దోన్ వాన్, కోశాధికారి బడుగుల చంద్రశేఖర్, బాలాజీ, కోడి సైదులు, జనరల్ సెక్రెటరీ కప్పల ఉపేందర్, గౌరవ సలహాదారులు ఫణీంద్ర, ముజ్జుభాయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ నేతలవి అసత్య ఆరోపణలు

**వేద న్యూస్, నెక్కొండ :**

బీఆర్ఎస్ నేతలు అధికార పార్టీ అయిన తమ కాంగ్రెస్ లీడర్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బి. నరేష్ పేర్కొన్నారు. నెక్కొండ పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..చంద్రుగొండ, పత్తిపాక గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తలపైన అధికార పార్టీకి సంబంధించిన నాయకులు అక్రమ కేసులు పెడుతున్నారనీ అసత్య ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు. కానీ గతంలో గులాబీ పార్టీ లీడర్లే అక్రమ కేసులు పెట్టి జనాలను ఇబ్బందులకు గురిచేసారని విమర్శించారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన పిడిఎస్ బియ్యం ద్వారా కోట్లు స్వాహా చేసిన ఘనత వారిదేనని పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. హుందాతనంతో రాజకీయాలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామారావు మహమ్మద్ అఫ్జల్ బొల్ల శివకుమార్, కొంగర దినేష్,భుక్య వెంకన్న,అప్పం ప్రసాద్, కట్టమల్లు,ముసుకు రాంప్రసాద్,కాంకనాల అజయ్,భార్గవ్, భూక్య రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



- యూత్ కాంగ్రెస్ లీడర్ నరేష్

# కార్మికుల హక్కులు సాధించిన రోజే మే డే

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



ప్రపంచంలో 18 గంటల పని దినాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితమే నేడు కార్మికులు హక్కులను సాధించిన రోజు అని సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగ నాయక్, సాయి,కార్యదర్శులు ధీరావత్ శాంతా,పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు.గురువారం మే డే దినోత్సవ కార్యక్రమాలను దామరచర్ల మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం దామచర్ల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్ సహాయ కార్యదర్శులు ధీరావత్ శాంత పోలేపల్లి ఉదయ్ కుమార్ ఎర్రజెండా ఎగురావేసి మాట్లాడారు.1886లో చికాగో నగరం లో 8గంటాల పని సాధన కోసం తుపాకీ గుండ్లకు ఎదురేగిన కార్మికులు పెట్టుబడిదారులు ముష్కరుల తుపాకీ గుళ్ళకి గుండె చూపిన దిరులు.ఎరులై పారిన రక్తం నుండి ముంచి ఎత్తిన జెండా ఎర్రజెండా,ఆనాటి స్ఫూర్తితో అమరుల త్యాగంతో ఆనాడు సాధించుకున్న హక్కుల రక్షణ కోసం ఈనాడు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందనీ అన్నారు. కార్మికులంతా బానిసలై యంత్రాలలో యంత్రాలై యంత్రాలకు కందనీ ఆవిరై చితికిపోయిన వారే రోజుకు 12 గంటలు ఫాసిస్తూ ప్రభుత్వం చట్టం చేయడం దారుణమాని అన్నారు. ఆ రోజు నుండి ఈరోజు వరకు పేదల పక్షాన ఉండి వంద సంవత్సరాలుగా పోరాడుతున్న ఏకైక చరిత్ర కలిగిన ఎర్రజెండాను యేశక్తి ఆపలేదని అన్నారు.మే డే ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ నాడు కార్మికులతో రోజుకు 16 నుంచి 20గంటలు పనిచేయించే వాళ్ళని అన్నారు.పనిచేసే కర్మకారాలలో సరైన సౌకర్యాలు కూడా కల్పించలేదన్నారు.దీంతో కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన శ్రమను మరవడానికి కాస్త విశ్రాంతి తీసుకున్న దిక్కర నేరం కింద జరిమానా విధించేవారని అన్నారు.నేపథ్యంలో కార్మికులలో తిరుగుబాటు మొదలై కార్మిక సంఘాల నిర్మాణం ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాల్లో కనీస వసతులు కల్పించాలని తగినంత విశ్రాంతిని ఇవ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు.ఈ పోరాటంలో ఎంతోమంది కార్మికులు మరణించినారని తమ హక్కులను సాధించుకున్నారని వారి స్ఫూర్తి కి గుర్తుగా జరుపుకునేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే అన్నారు. 1886లో చికాగో కార్మికులు తమ విలువైన నెత్తురును పారించి 8 గంటల పని దినాల హక్కులను సాధించాలని 139 సంవత్సరాల క్రితం సాధించుకున్న హక్కు నిత్యం ఉల్లంఘనలకు గురై నేడు పబ్లిక్ ప్రైవేట్ రంగ సంస్థలు ఇంకా అదనపు విలువను దోపిడీ చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య,సుద్దబోయిన రాములు, వెంకన్న,విజయ్, వినయ్,విష్ణు, రాంబాబు, సుదీర్,సత్తిబాబు, సైదులు,ఎల్లమ్మ,సైదమ్మ, రాములమ్మ,పెండెం సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను రిబేట్‌లో
# జమ్మికుంట టాప్




వేద న్యూస్,జమ్మికుంట :
రాష్ట్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఏప్రిల్ నెలలో 5 శాతం రిబేట్ కేటాయించడం జరిగిందని, అందులో భాగంగా 13 కార్పొరేషన్ లతో కలుపుకొని, 151 మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలిచినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు స్వయంగా కొంత మంది బిల్ కలెక్టర్ లకు, వార్డు ఆఫీసర్ లకు ఫోన్ చేసి ఆస్తి పన్ను చెల్లించడంలో మక్కువ చూపడం, మన జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని తెలుసుకొని.. ఆస్తి పన్ను చెల్లించడం హర్షణీయమన్నారు. తెలంగాణలో సైతం ఆస్తి పన్ను మొదటి సరిగా 55.04 శాతంతో మొదటి స్థానంలో నిలవడం జరిగిందన్నారు. గతంలో ఆస్తి పన్ను వసూళ్లలో సైతం మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పుడు 5శాతం రిబేట్ లో ఆర్ ఐ, ఆర్ ఓ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ప్రజలకు ఆస్తి పన్ను వసూళ్లపై వ్యక్తిగతంగా కలిసి వారికి పన్నులు చెల్లించడంలో లాభాలు వారికి క్లుప్తంగా వివరించి, ఆస్తి పన్ను వసూలు చేశారని ఆయన అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లలో మొదటి స్థానం సాధించడం పట్ల సీ.డి.ఏం.ఎ. పలువురు ఫోన్ లో అభిందించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు గాను జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.మూడు కోట్ల రూపాయల నిధుల ప్రొసీడింగ్ కాపీని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇంత గొప్ప స్థానాన్ని అధిరోహించడానికి సహకరించిన, మాజీ ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పట్టణ ప్రజలకు, వర్తక, వ్యాపారస్థులకు, మున్సిపల్ ఆర్.ఐ., ఆర్.ఓ., అధికారులకు, వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్.ఐ. భాస్కర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కార్మికుల కోసం అంబేద్కర్ చేసిన సేవలు మరువలేని

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



అంతర్జాతీయ కార్మికదినోత్సవం మే డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నల్లగొండ రీజియన్ మిర్యాలగూడ డిపోలో నిర్వహించడం జరిగింది. యస్.సి/ యస్.టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నల్లగొండ రీజియన్ కమిటీ మరియు మిర్యాలగూడ డిపో కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కార్మిక సోదరీ,సోదరులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచి "మే డే" లో భారత రాజ్యాంగనిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు భారతదేశ కార్మికుల కొరకు చేసిన కృషిని వివరించడం జరిగింది. స్వాతంత్ర్యం రాకమునుపే 1942 నుండి 1946 వరకు బ్రిటిష్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఉండి 14గంటలు ఉన్న పని విధానాన్ని 8 గంటలకు మార్చి చట్టం చేసి కార్మికులకు ఈఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ లాంటి సంక్షేమ పథకాల అమలు వారాంతపు సెలవు దినం (వీక్లీ ఆఫ్ ) స్త్రీ,పురుషులకు ఒకే పనికి ఒకే వేతనం ఇవ్వడానికి,మహిళలకు ప్రసూతి సెలవులు,కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకొని సమ్మె చేసుకునే హక్కు కల్పించారు.ఈ హక్కులన్నిటిని తాను రాసిన రాజ్యాంగంలో పొందుపరచి కార్మికులకు ఎంతో మేలు చేశారని,ఈ విషయం సంఘటితరంగ మరియు అసంఘటితరంగ కార్మిక వర్గం మరువకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి కడియం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరివెంకటరత్నం,డిపో కార్యదర్శి డి.బి.రాజు, అధ్యక్షులుదైదబాల,ముఖ్య సలహాదారులు వై.సత్యానందం, బీ.సీ నాయకులు మోడల్ నాగయ్య,జి.యస్.నారాయణ మైనార్టీ నాయకులు యం.డి.ఆజం, జె.వెంకయ్య,ఆర్కే నాయక్, ఆర్.పి.సి రెడ్డి,నారాయణ మహిళా కండక్టర్లు పుష్ప,రషీదా,విజయలక్ష్మి పాల్గొన్నారు.

# వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

**వేదా న్యూస్, సూర్యాపేట ప్రతినిధి:**



కేతేపల్లి మండలంలోని కొప్పోలు గ్రామంలో జిల్లా యువజన, క్రీడా శాఖ నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. పి. రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నల్గొండ జిల్లా డీ సీ ఎం ఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి కేతేపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ శివతేజ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కేతపల్లి మండలంలోని మా కొప్పోలు పాఠశాలలో ఇలాంటి క్రీడలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలలో రాణించి జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి పేరు తీసుకురావాలని పిల్లలతో ఆటలాడిస్తున్న స్థానిక పిఈటి బంటు రవిని అభినందించారు. కేతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శివతేజ మాట్లాడుతూ యువత ఆటపాటలతో మానసికంగా శారీరకంగా దృఢమవుతారని ప్రైవేటు పాఠశాలలో స్వేచ్ఛ ఉండదని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎందరో ఉన్నత పదవులు అధిరోహించారని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పేరుమల్ల శేఖర్, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ బాబా, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కప్పల సైదులు, వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, చింతమల రమేష్, పాఠశాల అధ్యాపకులు కుశలవ రెడ్డి, వీరభద్రయ్య, నాగయ్య, సి ఆర్ పి కంచర్ల మహేందర్, పీటీలు సైదులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ప్రారంభమైన సమ్మర్ క్యాంప్

**వేద న్యూస్, కమలాపూర్ :**




హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను కమలాపూర్ మండల విద్యాధికారి కే శ్రీధర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో వివిధ రంగాలలో నైపుణ్యం పెంపొందించడానికి, మెలకువలు నేర్పించడానికి కంకణం కట్టుకుంది. అందులో భాగంగానే ఆరవ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, కాలిగ్రఫీ, ఇండోర్ గేమ్స్, బేసిక్ మ్యాథ్స్, మోరల్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ వంటి అంశాల్లో నిపుణుల చేత శిక్షణ ఇప్పించటం, మెలకువలు నేర్పించడం సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశమని, ఈ సమ్మర్ క్యాంప్ మే 1వ తేదీ నుండి మే 15 తారీకు వరకు 15 రోజులపాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు . ఈ సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఉప్పల్ హెచ్ఎం వాణి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉప్పల్ హెచ్ఎం నిర్మల, ఏ ఏ పీ సి సభ్యురాలు నద్దునూరి రాణి, నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం శ్రీనివాస్, నద్దునూరి ప్రసాద్, యూత్ అధ్యక్షులు సత్యపాల్, రాణా ప్రతాప్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉన్నారు. ఉప్పల్, ఉప్పల్ పల్లి, దేశరాజు పల్లి గ్రామాల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# కుల గణనకు రోల్ మోడల్ తెలంగాణ

వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :
జనాభా లెక్కలతో పాటు కులగణన చేపడతామని కేంద్ర క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం భారత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విజయం అని, దేశకుల గణనకు తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం నాడు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆచరిస్తుంటే కేంద్ర ప్రభుత్వం దాన్ని అనుసరిస్తుందని కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్ గాంధీకి ఆ క్రెడిట్ దక్కుతుందని అన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేసి తీరుతామని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్న నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ కులగణన ఎందుకు చేయాలి? అనే దానిపై ప్రజలోకి విస్తృతంగా తీసుకువెళ్లారని అన్నారు.తాజాగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చెయ్యాలనే నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. రాహుల్ గాంధీ ఎత్తుకున్న కులగణన అంశం ప్రజల్లోకి వెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేస్తామని ప్రకటించిందని,మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో కులగణనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రధానమంత్రి మోడీ ఇప్పుడు కులగణనపై నిర్ణయం తీసుకున్నారు అంటే అది రాహుల్ గాంధీ విజయంగా భావిస్తున్నామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ దశాబ్ద కాలంగా కుల గణన రిజర్వేషన్ల అమలును విస్మరించిందని కాంగ్రెస్ అగ్రనేతల డిమాండ్ తో ఈ నిర్ణయం తీసుకోవడం రాహుల్ గాంధీ ఆలోచనకు అద్దం పడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన లోపభూయిష్టంగా ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి,రాహుల్ గాంధీకి అండగా ఉంటారని అన్నారు.

# తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**వేద న్యూస్, రంగారెడ్డి ప్రతినిధి :**

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం నాడు ప్రమాణస్వీకారం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్లు, మీర్ పేట కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి, పెండ్యాల నరసింహ పాల్గొన్నారు. అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మాట్లాడుతూ నూతనంగా ప్రమాణం చేసిన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ గతంలో పనిచేసిన వారందరికీ అభినందనలు తెలుపుతూ కాలనీ అభివృద్ధి విషయంలో మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కాలనీలో అందరినీ కలుపుకొని అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి లో ముందుండాలని కోరారు. తిరుమల హిల్స్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా పాలెం నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ కవచం రఘు, కోశాధికారిగా గజవాడ కృష్ణ, ఉపాధ్యక్షులుగా సత్యనారాయణ, ముదిరాజ్ కుమారస్వామి, నరసింహ, గేమ్స్ సెక్రటరీగా జనార్ధనా చారి, నీలకంఠం హరీష్, బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భానుచందర్, విజయ్, యశ్వంత్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, సురేష్ బాబు, ధనరాజ్, కార్తీక్, కపిల్, వెంకటేష్, రమేష్, సాగర్, రఘునాథ్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# ఎన్ జీఓస్ కి నూతన లైబరరీ నిర్మాణం పనులు ప్రారంభం

**వేద న్యూస్,ఎల్బీనగర్ :**



బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని ఏన్.జి.ఓస్ కాలనీ లైబ్రరీ గ్రౌండ్ లో నూతన గ్రంథాలయం నిర్మాణం కొరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గత భారాస ప్రభుత్వ హయాంలో దాదాపు 1కోటి 95లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.దానిలో భాగంగా అట్టి నిర్మాణ పనులు కొంతమేర ఆలస్యం కావడం జరిగింది.ఆ స్థలంలో పలు అన్ని భవనాలు ఒకటే స్థలంలో జీ ప్లస్ 4 భవనాలుగా నిర్మించలని సుధీర్ రెడ్డి ప్రతిపాదనలు చేయడం జరిగింది.దానిలో భాగంగా ఎట్టకేలకు అట్టి లైబ్రరీ భవనం నిర్మాణ డిజైన్స్ పూర్తి కావడంతో అట్టి స్థలంలో లైబ్రరీ పనుల కోసం గురువారం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్,ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస చింతల రవికుమార్, పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళలు, కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు,యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మ కళాత్మకతను చాటుకున్న నరేష్ చారి



వేద న్యూస్, కోదాడ :
కోదాడ కు చెందిన సూక్ష్మ కళాకారుడు వెగ్గలం నరేష్ చారి గురువారం మే డే సందర్భంగా పెన్సిల్ మొనపై సుత్తీ కొడవలి నక్షత్రాన్ని,శ్రమ జీవుల ఆయుధాల ప్రతిమలను ఆవిష్కరించి తన కళాత్మకతను చాటుకున్నాడు.నరేష్ చారి గతంలో పప్పు గింజలు,బియ్యపు గింజలు,చాక్పీస్,పెన్సిల్ మొనల లాంటి సూక్ష్మ వస్తువులపై అనేక అద్భుత కళాఖండాలు,సినీ నటుల స్వాతంత్ర్య సమరయోధుల ప్రతిమలు చెక్కి పలువురి మన్ననలను పొందాడు.ప్రభుత్వం ప్రోత్సహిస్తే సూక్ష్మకళలో రాణించి రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకవస్తానని నరేష్ చారి అన్నారు.

వేద న్యూస్

శుక్రవారం మే 02, 2025



## దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజమే

**వేద న్యూస్, మోతే :**

ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం కలిగించేది ఎర్రజెండా పోరాటాలె అని కార్మికులు కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు అన్నారు. గురువారం మేడే సందర్భంగా మోతే మండల పరిధిలోని సిరికొండ, రాఘవాపురం ఎక్స్ రోడ్, రాఘవాపురం, నామవరం, మోతే, రావి పహాడ్, మామిళ్లగూడెం, బీఖ్యా తండా గ్రామాలలో సిపిఎం పార్టీ,సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## 'పది'లో శ్రీ చైతన్య విద్యార్థుల జయకేతనం

**వేద న్యూస్, వరంగల్ జిల్లా:**

పదవ తరగతి ఫలితాల్లో 'శ్రీచైతన్య విజయకేతనం ఎగురవేసింది. విడుదలైన 'పది' ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేసి కనీ, వినీ ఎరుగని రీతిలో అద్భుతమైన ఫలితాలు సాధించారని డైరెక్టర్లు, ప్రిన్సిపల్, స్టాఫ్ కొనియాడారు. వి రాజశ్రీ 594, సాయిసుసజ్ఞ 588 మార్కులతో ఉన్నత స్థానంలో నిలిచారన్నారు. వంద శాతం ఉత్తీర్ణతతోపా టు 15 మందికి పైగా విద్యార్థులు 580 పైగా మార్కులు సాధించారన్నారు. ఈ విజయంలో భాగస్వాములైన ప్రిన్సిపల్ పి లక్ష్మి గారు మాట్లాడుతూ టాప్ రాంక్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఇలాంటి విజయాలు మారినో సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లి దండ్రులను పాఠశాల డైరెక్టరు మల్లంపాటి శ్రీధర్, శ్రీ విద్య, డి.జి.యం చేతన్, ఎ.జి.యం.రాజేశ్వర్ రెడ్డి, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు అభినందించారు.



## కొండపాకలో ఘనంగా మే డే

**వేద న్యూస్, వీణవంక:**

హక్కుల సాధనకు కార్మికులు నడుంబిగించి ఉద్యమించాలని హమాలీ సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నాడు కార్మికులు పోరాటాలతో ప్రాణత్యాగం చేసి ఎనిమిది గంటల పని విధానాన్ని.. సాధించారని కానీ, నేటి పాలకులు పని గంటల పెంపునకు సిద్ధమవుతున్నారని, దీనిపై కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంబాల నరసయ్య హమాలి సంఘ నాయకులు పెద్దపల్లి రాజయ్య అడిగొప్పుల రాజయ్య. సంపత్ పూరెళ్ళ కుమార్ కొలుగూరి నర్సయ్య ఈదునూరి కుమార్ ఈదునూరి తిరుపతి కన్నవేని సంపత్ దాట్ల శ్రీను రాజేష్ తోట బన్నీ కాసర్ల కేశవులు రాచర్ల ప్రశాంత్ మహేష్ వేణు రాచపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

## మే డే జెండా ఆవిష్కరణ

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలో మే డే సందర్భంగా తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగర సాంబయ్య మే డే జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 1886 షికాగో లోని హే మార్కెట్లో జరిగిన ప్రదర్శనె ఈ మే డే పుట్టుక అన్నారు. భారత స్వాతంత్రం కోసం అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారత ప్రజలకు కార్మికుల హక్కులను రద్దు చేస్తూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను అప్పనంగా అప్పగిస్తున్నారని మండిపడ్డారు. కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ ,బీసీ లకు చట్టబద్ధంగా ఉన్న రిజర్వేషన్లను లేకుండా చేస్తున్నారని గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వము ఒక పరిశ్రమ గాని భారీ నీటి ప్రాజెక్టు గానీ నిరుద్యోగ సమస్యను తీర్చడంలో విఫలమయ్యారని వారు మండిపడ్డారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆడెపు అశోక్, వాపక్షవాదులు పాల్గొన్నారు.

# కష్ట జీవుల పండగనే మేడే

- సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల రాములు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



శ్రమజీవుల పండగ మే దేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు చింతకుంట్ల రాములు అన్నారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో మే డే వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం అహర్నిశలు పోరాడుతానని పేర్కొన్నారు. పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ 18 వేల రూపాయల వేతనం చెల్లించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దోపిడీదారులు,దురాగతాలకు వ్యతిరేకంగా శ్రామికులు పిడికిలెత్తిన రోజే మేడే అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా కార్పొరేట్ చేతుల పెట్టి కార్మికుల పొట్ట కొట్టిందని దుయ్యబట్టారు. కార్మికుల హక్కుల సాధన కోసం సంఘటిత,అసంఘటిత అన్ని వర్గాల ప్రజలు కదం తొక్కిన రోజు మేడే పండుగ ఘనంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చింతకుంట్ల లక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మేక లలిత, శ్రీ రామలింగేశ్వర మాజీ చైర్మన్ ఎలగపల్లి లక్ష్మీ వెంకటేష్, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు దామెర్ల అంజయ్య, కార్మికుల అధ్యక్షులు మేక రాంబాబు, దుగ్గె నరసయ్య, ఇట్టమల్ల వెంకటయ్య, మేక వెంకటయ్య, దుగ్గే శ్రీనివాస్, రాయి సత్యనారాయణ, దుగ్గె జానయ్య, రాయి ప్రసాద్, ఇట్టమల్ల నగేష్, రాయి చిరంజీవి, ఎలగపల్లి నరేష్, బొల్లెద్దు రాములు, మేక రాకేష్, నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 139వ మే డే వేడుకలు

**వేద న్యూస్, ఎన్టీపిసి, జ్యోతి నగర్:**




సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం 139వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని వివిధ ప్రదేశాల్లో జెండా ఆవిష్కరణలు, సమావేశాలు ఘనంగా నిర్వహించాయి. ఎన్టిపిసి ప్లాంట్ గేట్ 2 వద్ద ,యూనియన్ కోశాధికారి దండ రాఘవరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్‌లో గీట్ల లక్ష్మారెడ్డి, సండే మార్కెట్‌లో హమాలి సంఘం నాయకుడు ఏ. పోచం, కుందన్‌పల్లి యాష్‌పాండ్‌లో ఎం. రాజమల్లు జెండా ఆవిష్కరణలు నిర్వహించారు.

అనంతరం ఎన్టిపిసి సిఐటియు కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆర్ఐడబ్ల్యూయు ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం 1886లో చికాగోలో జరిగిన ఉద్యమాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మే డే నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించి జీవో విడుదల చేయాలని, రాష్ట్రంలో జీవో నంబర్ 22ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగే దేశవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. బిక్షపతి, నాయకులు ఈ. రాజేశ్వర్, ఈ. భూమయ్య, కాదశి మల్లేష్, కె. రాజ్‌కుమార్, పి. సునీత, ఎండి. యాకుబ్, వీ. శ్రీనివాస్ రెడ్డి, ఏ. శంకర్, టీ. నారాయణ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, సాంబయ్య, విజయ్, శంకరాచారి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేటలో ఘనంగా మే డే సంబరాలు

**వేద న్యూస్, కాజీపేట :**



కాజీపేట పట్టణంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఎగరవేసి మే డే సంబరాలను అన్ని సంఘాల కార్మిక నాయకులతో, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలోని కార్మికులకు సంఘీభావం, మద్దతు, ప్రశంసల దినంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అలాగే ట్రై సిటీ యూనియన్ సంఘాలకు కేటాయించిన స్థలం పత్రాలను ఎమ్మార్వో తో కలిసి కార్మికుల అందించారు. కాజీపేట అభివృద్ధి చేసిన పనులు గురించి మాట్లాడుతూ మరిన్ని పనులు మెరుగుపరుస్తానని హామీ ఇస్తున్నానన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63 డివిజన్ విజయశ్రీ రజాలి, ఎండి అంకుష్, అబు బాకర్, 47వ డివిజన్ అధ్యక్షుడు అజ్గర్, మైసారపు సిరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమార్, కాజీపేటలో ఉన్న కార్మిక సంఘాల నాయకులు, కాజీపేట ట్రైసిటీ ఆటో యూనియన్ ముఖ్య సలదారులు సిలువేరు విజయభాస్కర్, మేస్త్రి సంఘం అధ్యక్షుడు, ఇమ్మడి రాజు కాజీపేట ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షుడు పోగుల జాక్సన్, పెయింటర్ యూనియన్ అధ్యక్షుడు గబ్బెటి ఎల్లేష్, ట్రై సిటీ యూనియన్ అధ్యక్షుడు గడప శ్రీనివాస్, మార్బుల్ యూనియన్ అధ్యక్షుడు రఫిక్, ప్లంబర్ యూనియన్ అధ్యక్షుడు బిక్షపతి, వివిధ సంఘాల ప్రధాన కార్యదర్శులు, కమిటీ మెంబర్స్, కార్మిక సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల రద్దుకై పోరాడండి

### న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని వాటి రద్దుకు కార్మిక వర్గం పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ పడమర కోట సెంటర్ లో 139 వ మేడే ఉత్సవాలను ఘనంగా జరిపారు. ముందుగా కార్మికుడైన ఎండి అక్బర్ జెండా ఆవిష్కరించగా అనంతరం జరిగిన కార్యక్రమానికి మైదం సంజీవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ మోడీ ప్రభుత్వం దేశంలో ఫాసిస్టు పాలన కొనసాగిస్తూ కార్మిక రైతు ఇతర పీడిత వర్గాల హక్కుల పై దాడులు చేస్తున్నదని ఆయన అన్నారు. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మాట్లాడుతూ స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దేశ బడా కార్పొరేట్లకు విదేశీ పెట్టుబడిదారులకు దోపిడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్నదని అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ నలిగంటి పాల్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఇతర సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోల్కొండ బోనాలకు డేట్ ఫిక్స్..

**వేద న్యూస్, హైదరాబాద్**

నగరంలో నిర్వహించే బోనాల సంబరాల షెడ్యూల్‌ను దేవాదాయశాఖ అధికారులు విడుదల చేశారు. చారిత్రక గోల్కొండ బోనాలతో పాటు పాతబస్తీ లాల్‌దర్వాజా బోనాలు, సికింద్రాబాద్ బోనాల తేదీలను కూడా ప్రకటిం చారు. మరో రెండు నెలల్లో ఈ బోనాల సంబరాలు మొదలు కానున్నాయి. తెలంగాణ ప్రజలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే పండుగల్లో బోనాలు ఒకటి. రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ తేదీలను పరిశీలిస్తే.. చారిత్రక గోల్కొండ కోట శ్రీజగదాంబిక అమ్మవారి బోనాలు జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 24వ తేదీతో ముగుస్తాయి. ఇక సికింద్రాబాద ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు జూలై 13న, లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాలు జూలై 20న జరగనున్నాయి. గతేడాది గోల్కొండ బోనాలలో 25 లక్షల మంది భక్తులు పాల్గొనగా, ఈసారి ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# కులగణనలో తెలంగాణ రోల్ మోడల్

మొదటి పేజీ తరువాయి

పార్టీలు,సివిల్ సొసైటీలు, ప్రజల నుంచి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. ఈ ప్రక్రియలు పూర్తైన తర్వాత కుల గణనపై విధివిధానాలను ఖరారు చేయాలని సూచించారు. ఈ గణన పూర్తి చేయడానికి ఏడాది కాలం సరిపోతుందని తెలిపారు.

కుల గణన చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, అందుకే శాసనసభ ద్వారా ఒక తీర్మానం ఆమోదించి కేంద్రానికి నివేదించామని తెలిపారు. కుల గణన విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సహకరించడానికి తమ ప్రభుత్వం ఒక బాధ్యతగానే చూస్తుందని అన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయాల జోలికి, పంతాలకు పట్టింపులకు వెళ్లదలచుకోలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో కుల గణన ఏ విధంగా చేపట్టిందో ముఖ్యమంత్రి వివరిస్తూ, దేశవ్యాప్తంగా చేపట్టాలనుకుంటున్న కుల గణనకు తెలంగాణలో చేపట్టిన గణన ఒక మార్గదర్శిగా నిలుస్తుందని, తమ అనుభవాలను పరిగణలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

శిబిరంలో భాగంగా గురువారం మే డే రోజు చైతన్య నగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో నడుస్తున్న పతంజలి నిత్య యోగ సెంటర్ వారు మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు నిర్వహిస్తూ దైనందిన జీవితంలో ఉపయోగపడే సాధారణ మెడిసిన్ కూడా ఇవ్వడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాలతో పాటు రక్తదాన శిబిరాలు,ప్రతివేసవిలో మంచినీరు,మజ్జిగ పంపిణీలు లాంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంజలి యోగ సెంటర్ నిర్వాహకులు నాగేందర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ,ప్రతినిత్యం యోగా కూడా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని,మనిషి యొక్క జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి బీపీ,షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ కుటుంబ సభ్యులతో పాటు పతంజలి యోగ గురువు నాగేందర్, కరుణమ్మ,జ్యోతి, సరిత, వెంకటమ్మ, పద్మ, చంద్రకళ, సూర్యకళ, కుసుమ, శ్రీనివాస్,బ్రహ్మాచారి,కొత్తపల్లి సైదులుతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు లక్ష్మణ్,శ్రీనివాస్,యాదగిరి,కృష్ణ, కార్తీక్,షాహీర్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073